# బిసిల బట్టలు విప్పుతావా జగన్ రెడ్డి

### డా.యం.ఉమేష్ రావు,రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి

స్వర్ణ సాగరం-శ్రీకాళహస్తి.

విధి నిర్వహణలో పక్షపాత రహితంగా ఉంటూ, చట్టాన్ని అనుసరించి పై అధికారుల సూచనలతో పనిచేస్తున్న పోలీసు వ్యవస్థలోని మా బిసిల బట్టలు విప్పుతావా జగన్ రెడ్డి అని తెలుగుదేశం పార్టీ, బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు ప్రశ్నించారు.

రాగద్వేషాలకు అతీతంగా విధి నిర్వహణలో నిక్కచ్చిగా ఉంటూ చట్టప్రకారం నడుచుకునే రామగిరి ఎస్సై సుధాకర్ యాదవ్ ను ఏకవచనంతో సంబోధిస్తూ, అత్యంత జుగుప్సాకరంగా మాట్లాడిన జగన్ రెడ్డి వెంటనే బిసి సమాజానికి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.

జగన్ లాంటి ఓ క్రిమినల్ నాయకుడిగా ఉంటే ఎంతటి ప్రమాదమో నిన్న మరోసారి ఆంధ్రప్రదేశ్ ప్రజలకు అర్థమై ఉంటుందని తెలుపుతూ, అనంతపురం జిల్లా రాప్తాడులో కురుబ లింగమయ్య కుటుంబాన్ని ఓదార్చే నెపంతో, బలప్రదర్శన ప్లాన్ అమలు చేశారు. సెన్సిటివ్ ప్రాంతం అని ముందే అప్రమత్తమైన పోలీసు అధికారులు 1100 మంది పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేసినప్పటికీ, ప్రభుత్వంపై బురదజల్లాలనే దురుద్దేశంతో వైసిపి అల్లరి మూకలు పోలీసులతో కావాలనే ఘర్షణ పడటం, తిరిగి పోలీసులనే నిందించడం జగన్ రెడ్డి దిగజారుడు రాజకీయాలకు నిదర్శనం అని ఆరోపించారు.ఒంటి మీద ఖాకీ చొక్కా పడాలంటే ఎంత కష్టపడాలో తెలుసా జగన్ ? ఒక మహిళా ఎస్సైని పట్టుకొని బట్టలు ఊడదీస్తా అంటావా ? ఇదేనా నీ తల్లిదండ్రులు నీకు నేర్పిన సంస్కారం అని ప్రశ్నించారు.ఎవరో ఇస్తే వేసుకునే బట్టలు కాదు పోలీసు యూనిఫాం. కష్టపడి చదివి, పోటీ పరీక్షల్లో నెగ్గి, పోలీసుగా ఎంపికైన తర్వాత వేసుకునేదే యూనిఫాం. ఎవడో వచ్చి ఊడదీయటానికి పోలీసులు వేసుకునే యూనిఫాం అరటి తొక్క కాదని జగన్ రెడ్డిని హెచ్చరించారు. తాను ముఖ్యమంత్రిగా అధికారం ఎలగబెట్టిన ఐదు సంవత్సరాల పాటు తన సొంత సామాజిక వర్గానికి చెందిన వారికి మాత్రమే అధిక ప్రాధాన్యత కలిగిన స్థానాలలో పోస్టింగులు ఇచ్చి, అన్ని అర్హతలు కలిగిన సమర్థవంతమైన ఎందరో బిసి, యస్సీ, యస్టీ అధికారులను అప్రాధాన్యతా స్థానాలలో ఉంచి తీవ్రమైన వివక్ష చూపిన కుల పక్షపాతి జగన్ రెడ్డి



అని, ప్రస్తుత ఎన్డీయే ప్రభుత్వంలో బిసి అధికారులు కీలక స్థానాలలో ఉండటం చూసి జీర్ణించుకోలేక పోతున్నాడని ఆరోపించారు.ఈ కార్యక్రమంలో వన్నియకుల క్షత్రియ సంక్షేమ మరియు అభివృద్ధి డైరెక్టర్ మిన్నల్ రవి, తెలుగుదేశం పార్టీ సాంస్కృతిక విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి నెమళ్ళూరు బుజ్జి, బిసి విభాగం శ్రీకాళహస్తి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మునిరాజా యాదవ్,నాయీ బ్రాహ్మణ సాధికార సమితి తిరుపతి పార్లమెంటు సోషల్ మీడియా కన్వీనర్ కోట చంద్రశేఖర్, పద్మశాలి సాధికార సమితి తిరుపతి పార్లమెంటు నాయకుడు చింతగింజల సునీల్,బిసి విభాగం తిరుపతి పార్లమెంటు నాయకులు భాస్కర్, మణి, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ప్రతినిధుల మెప్పు కొరకు అధికారుల అత్యుత్సాహం





HIGH COURT FOR THE STATE OF TELANGANA
AT HYDERABAD
(Special Original Jurisdiction)
TUESDAY, THE FOURTEENTH DAY OF JUNE
TWO THOUSAND AND TWENTY TWO
PRESENT
THE HONOURABLE SMT JUSTICE LALITHA KANNEGANTI
WRIT PETITION NO: 25313 OF 2022

Between:
...PETITIONER
AND
...RESPONDENTS

I.A.NO:1 OF 2022

Counsel for the Petitioner : SRI.K.RATNA SAGAR
Counsel for the Respondent Nos.1 & 2 : GP FOR ROADS BUILDINGS
Counsel for the Respondent Nos.3 & 4 : G.P FOR IRRIGATION
Counsel for the Respondent No.5 : G.P FOR REVENUE
Counsel for the Respondent No.6 : SRI.N.PRAVEEN KUMAR
The Court made the following ORDER

## నష్ట పరిహారం చెల్లించకుండా ఎలాంటి అనుమతులు లేకుండానే రోడ్ల నిర్మాణం

### అధికారులపై హైకోర్టులో ఫిర్యాదు చేసిన ఓర్సు వేలంగి రాజు

స్వర్ణసాగరం సూర్యాపేట జిల్లా ఏప్రిల్ / 09

సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ నియోజకవర్గంలో ఆర్%బీ,రెవిన్యూ, నీటిపారుదల శాఖ, మున్సిపల్ అధికారులపై హైకోర్టులో మంగళవారం కోర్టు ధిక్కరణ ఫిర్యాదు నమోదు అయింది. 2022 సంవత్సరంలో హుజూర్ నగర్ మున్సిపాలిటీ పరిధిలో లింగగిరి మేజర్ కాలువ పై ఇండ్లను తొలగించి హుజూర్ నగర్ పట్టణానికి నలువైపులా రోడ్లను ఏర్పాటు చేసేలా నాటి ఎమ్మెల్యే ఆదేశాలతో అధికారులు చర్యలు తీసుకున్నారు ఇందులో భాగంగా లింగగిరి మేజర్ కాలువ కుడి వైపున గల ఇండ్లను కూల్చివేయడం జరిగింది ఇట్టి కూల్చివేత లలో ఓర్సు వేలంగి రాజు హుజూర్ నగర్‌లోని సర్వే.నెం.291లో 33.60 చదరపు మీటర్ల విస్తీర్ణం 10-08-2020 తేదీన రిజిస్టర్డ్ సేల్ డీడ్ ద్వారా అతను కొనుగోలు చేసిన 40 చదరపు గజాల లో కొంత భాగం కోల్పోతుండడంతో ఆయన 14.06.2022 న తెలంగాణ రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రెటరీ రవాణా రోడ్డు మరియు భవనాల శాఖ రాష్ట్ర సెక్రెటరీ హైదరాబాద్, సూర్యాపేట జిల్లా ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, రోడ్లు మరియు భవనాలు, సూర్యాపేట జిల్లా సూపరింటెండెంట్ ఇంజనీర్, (ఎస్ ఈ) నీటిపారుదల శాఖ, సూర్యాపేట జిల్లా సూపరింటెండెంట్ ఇంజనీర్, (ఎస్ ఈ) (నాగార్జున సాగర్ ప్రాజెక్ట్), హుజూర్ నగర్ తహశీల్దార్, హుజూర్ నగర్ మునిసిపాలిటీ కమీషనర్ లను పార్టీలను చేస్తూ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేయడంతో 25313/2022 14.06.2022 న పిటిషనర్ స్వాధీనంలో జోక్యం చేసుకోవద్దని ప్రతివాదులను ఆదేశిస్తూ హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది నాటి ప్రభుత్వం మారి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో బైపాస్ పనులు ఊపందుకోవడంతో ఎలాంటి సమాచారం నిరుపేదలకు ఇవ్వకుండా నష్ట పరిహారం కూడా ఇవ్వకుండా దౌర్జన్యంగా ఇళ్లను పోలీస్ వ్యవస్థను అడ్డుపెట్టుకొని కూల్చడం జరిగిందని ఆప్పటికీ ఇళ్లను కూల్చొద్దని హైకోర్టు ఆదేశం ఉన్నా కూడా, అర్ధరాత్రి వరకు లెక్కచేయకుండా ఇళ్లను కూల్చి వేశారని ఓర్సు వేలంగి రాజు మరల అధికారులపై అక్రమ కూల్చి వేతలపై హైకోర్టులో ఫిర్యాదు చేయగా అట్టి కేసును విచారించి ఆ నిరుపేదలకు నష్టపరిహారం చెల్లించే వరకు ఆ పనులు నిలిపేయాలని కోర్టు ఆదేశించినట్లు తెలిపారు ప్రస్తుతం హైకోర్టులో కేస్ ఆర్డర్ ఉండగా అధికారులు కాంట్రాక్టర్లు ఇచ్చే ముడుపుల కోసం కక్కుర్తి పడి హైకోర్టుకు విరుద్ధంగా రోడ్డు ప్రారంభించి నష్టపోయిన వారిని మరోసారి బాధితులను మోసం చేయుటకు ప్రయత్నం చేయడంతో తాను హైకోర్టును ఓర్సు వేలంగి రాజు ఆశ్రయించడంతో మంగళవారం అధికారులపై కోర్టు ధిక్కరణ కేసు నమోదు అయినట్లుగా ఆయన తెలిపారు.

# సిఎస్ఐ దేవాలయము నందు స్త్రీల మైత్రి ఉపవాస కూడిక



స్వర్ణసాగరం సూర్యాపేట జిల్లా ఏప్రిల్ / 09

సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ పట్టణంలో శ్రీనగర్ కాలనీలో సి.ఎస్.ఐ దేవాలయం ముందు స్త్రీల మైత్రి ఉపవాస కూడిక ఏర్పాటు చేయడం జరిగింది.ఈ ఉపవాస కూడికకు ముఖ్య అతిథిగా బిషప్. పద్మారావు విచ్చేశారు పట్టణంలోని శ్రీనగర్ కాలనీ సి ఎస్ ఐ చర్చి నందు పట్టణ స్థాయి ఒకరోజు ఉపవాస ప్రార్థన కూడిక జరిగింది.ఈ కార్యక్రమమునకు డోర్నకల్ మండల అధ్యక్షుడు బిషప్ కె పద్మారావు మరియు స్త్రీల మైత్రి అధ్యక్షులు విజయ పద్మారావు డోర్నకల్ మండల కార్యదర్శి రెవరెండ్ బి విశ్వం, కమల విశ్వం అలాగే డోర్నకల్ అధ్యక్షుడు,స్త్రీల మైత్రి కోశాధికారి జ్యోతి పాల్గొన్నారు.ఈ కూడిక సమావేశంను ఉద్దేశించి వారు మాట్లాడుతూ ఉపవాస దినం నందు అందరూ ఆత్మీయ అభివృద్ధి పొందుకోవాలని అందుకు 41 దినములు ఎంతో భక్తి శ్రద్ధలతో ఆరాధించాలని సూచించారు వేకుజాము కాలమందు ప్రార్థన ఎంతో మేలని స్త్రీలకు వారి కుటుంబ క్షేమం కొరకు మరియు సంఘ అభివృద్ధి చెందాలని ఎక్కువ సమయాన్ని ప్రార్థనలో గడపాలని క్రీస్తు మాదిరిని అనుసరిస్తూ ఇతరుల క్షేమం కొరకు పని చేయాలని అన్నారు అదేవిధంగా బైబిల్ నందు అనేక స్త్రీలను మాదిరిగా ఉండాలన్నారు.ఈరోజు కూడికలో పాల్గొన్న వారందరూ ఆశీర్వదింపబడినట్లు ప్రార్థించి దీవించారు. ఈ కార్యక్రమం నందు డోర్నకల్ మండల కోశాధికారి జి ప్రకాష్ రావు మండల అధ్యక్షులు స్త్రీల మైత్రి కోశాధికారి హేమలత,సాగర్ గ్రూప్ చైర్మన్ రెవరెండ్ జి.జే కాంతారావు, వరకుమారి,కాంతారావు గ్రూప్ సెక్రటరీ ఆర్ శాంతరాజ్యం,అలాగే ఇతర మినిస్ట్రీ చైర్మన్లు, అధ్యక్షులు,పాస్టర్స్,సిస్టర్స్ స్థానిక కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రధానమంత్రి సురక్ష మాతృ అభియాన్ కార్యక్రమం




స్వర్ణ సాగరం బైరెడ్డిపల్లి ఏప్రిల్ 9:-

చిత్తూరు జిల్లా బైరెడ్డిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు డాక్టర్ విజయ చందర్ ఆధ్వర్యంలో మహతి ఫౌండేషన్ వారి సహకారంతో ప్రధానమంత్రి సురక్ష మాతృ అభియాన్ కార్యక్రమం జరిగినది హైరిస్కు గర్భవతులను గుర్తించి రక్త పరీక్షలు వైద్య పరీక్షలు చేయడం జరిగినది డాక్టర్ విజయ చందర్ అవగాహన కల్పిస్తూ గర్భవతులు వ్యక్తిగత శుభ్రత పాటిస్తూ రక్తహీనత నివారణ కొరకు పోషకాహారం తినాలని ప్రభుత్వాసుపత్రిలో కాన్పులు చేసుకోవాలని తెలిపారు సిహెచ్ఓ అనురాధ హెల్త్ ఎడ్యుకేటర్ సావిత్రి మాట్లాడుతూ కుటుంబ నియంత్రణ తల్లిపాలు వ్యాధినిరోధక టీకాలుప్రాముఖ్యత వడదెబ్బ నివారణ నిర్వహణ గురించి తెలిపారు ఈ కార్యక్రమంలో డాక్టర్ శాలినిసిబ్బంది పాల్గొన్నారు

తిరుపతి
చిత్తూరు నెల్లూరు అనంతపురం
విలేకరులు కావలెను
సంప్రదించండి : 9440352036

# నవీన్ కుమార్ రెడ్డి ని పరామర్శించిన - అంజూరు తారక శ్రీనివాసులు



స్వర్ణ సాగరం -శ్రీకాళహస్తి

తిరుపతిలో నవీన్ కుమార్ రెడ్డి తల్లి కీ:శే: పి. సరదమ్మ ఇటీవల కాలంలో అనారోగ్యంతో మరణించినారు సందర్భంగా నవీన్ కుమార్ రెడ్డి ని పరామర్శించి కుటుంబ సభ్యులకి శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు ప్రగాఢ సంతాపం తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వైయస్సార్సీపి యువజన అధ్యక్షుడు శ్రీవారి సురేష్, మాజీ కౌన్సిలర్ కంటా ఉదయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నరసింహా యాదవ్ ను సన్మానించిన- గాలి మురళి నాయుడు



స్వర్ణ సాగరం -శ్రీకాళహస్తి

తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర యాదవ కార్పొరేషన్ చైర్మన్ పదవి బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా గొల్ల. నరసింహ యాదవ్ ని తిరుపతిలోనీ క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి, దుశ్యాలువాతో సన్మానించి , శ్రీకాళహస్తీశ్వర స్వామి వారు చిత్రపటాన్ని , అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. తిరుపతి పార్లమెంట్ రైతు ఉపాధ్యక్షులు తక్కలపాటి ప్రకాష్ నాయుడు, తొట్టంబేడు మండల పార్టీ అధ్యక్షులు గాలి మురళి నాయుడు, అత్తిరాల భాస్కర్ గౌడ్ , నీల వర్ణం యాదవ్ , షేక్ రఫీ ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్న వారిలో ఉన్నారు.

# అమ్మ హాస్పిటల్ లో అరుదైన శాస్త్ర చికిత్స





స్వర్ణసాగరం సూర్యాపేట జిల్లా ఏప్రిల్ / 09

మేళ్లచెరువు మండలం కందిబండ గ్రామానికి చెందిన సురేష్ అనే వ్యక్తి గ్రామంలో చెట్లు కట్ చేసే పనులు చేస్తుంటాడు.కాగా బుధవారం ఉదయం గ్రామంలోని చెట్టు కట్ చేస్తుండగా మెషిన్ జారడంతో దాన్ని పట్టుకోబోయిన ప్రమాదవశాత్తు సురేష్ ఎడమ చేయి మిషన్ లో పడడంతో చేతి 7 నరాలు కట్ అయ్యాయి. కాగా బుధవారం హుజూర్ నగర్ పట్టణంలోనీ మన అమ్మ హాస్పిటల్ లో అరుదైన శాస్త్ర చికిత్స చేసి తొలగించాల్సిన చేతి నరాలను జాయింట్ చేసి మరలా సామాన్య స్థితికి చేర్చారు.ఈ ఆపరేషన్ లో హాస్పిటల్ వైద్య బృందం డాక్టర్ సుధీర్ కుమార్,డాక్టర్ విక్రమ్ మరియు ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ

### ప్రాజెక్టు డైరెక్టర్ వసంత భాయి

పెళ్లకూరు స్వర్ణసాగరం ఏప్రిల్ 9.



అంగన్వాడి కేంద్రాల్లో పూర్వ ప్రాథమిక విద్యను అభ్యసిస్తున్న చిన్నారుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ అవసరమని ప్రాజెక్ట్ డైరెక్టర్ వసంత భాయి పేర్కొన్నారు. బుధవారం కానూరు గ్రామంలోని అంగన్వాడి కేంద్రాన్ని ఆమె పరిశీలించారు. ఫుడ్ పాయిజన్ తో ఆరుగురు చిన్నారులు అస్వస్థతకు లోనైన విషయం పట్ల ఆమె ప్రత్యేక పరిశీలన చేపట్టారు. చిన్నారులకు మంచి పౌష్టిక ఆహారం అందించాల్సిన సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పు అని హెచ్చరించారు. ఫుడ్ పాయిజన్ వల్ల చిన్నారులకు ప్రమాదం జరగకపోయినప్పటికీ ముందస్తు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అంగన్వాడి కేంద్రం అద్దె భవనంలో నిర్వహించడం పై ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. పరిసరాలు అపరిశుభ్రంగా ఉండడం, పిల్లలకు అందించే పౌష్టికాహారంలో అశ్రద్ధ వహించడంపై అంగన్వాడి వర్కర్ శ్రీదేవి, ఆయా రంగమ్మ లకు మెమోలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ ఉమామహేశ్వరి, సూపర్వైజర్ సాయి లక్ష్మి చిన్నారుల తల్లిదండ్రులు ఉన్నారు.

# ఈనెల 11 న జిల్లా కేంద్రంలో ఎన్ పీ సి పెవిలియన్ కన్వెన్షన్ సెంటర్ నందు ఉద్యాన పంటల పై సమావేశం:జిల్లా కలెక్టర్



చిత్తూరు,స్వర్ణసాగరం,ఏప్రిల్ 09 .

మామిడి కొనుగోలు దారులు మరియు అమ్మకం దారుల సమావేశం– 2005 నిర్వహణ.మామిడి స్థానంలో ప్రత్యామ్నాయ పంటల సాగును ప్రోత్సహించడం. ఎగుమతి అవకాశాలు సంబంధిత అంశాలపై అవగాహన కార్యక్రమంలి రైతు సోదరులు ఈ కార్యక్రమం ను సద్వినియోగం చేసుకోండిలిజిల్లా కలెక్టర్. ఈనెల 11 న జిల్లా కేంద్రంలో ఎన్ పీ సి పెవిలియన్ కన్వెన్షన్ సెంటర్ నందు ఉ.10 నుండి సా. 5 గంటల వరకు ఉద్యాన పంటల పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరుగు తున్నదని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లా లో మామిడి, టమోటా పంటలు ప్రధానమైన పంటలు గా కలవని,జిల్లా వ్యాప్తంగా 72 వేల హెక్టార్లలలో ఉద్యాన పంటలు సాగులో ఉన్నాయని, ముఖ్యంగా మామిడి 25 మండలాల్లో ప్రధాన పంటగా,మామిడి లో తోతాపురి ఎక్కువగా సాగు లో ఉండడం వల్ల దిగుబడి ప్రతి ఏటా లభించడం వల్ల మామిడి గుజ్జు పరిశ్రమలు ఏర్పాటు అయ్యాయని, ఫలితంగా మామిడి గుజ్జు తయారీకి చిత్తూరు ప్రధాన కేంద్రంగా మారిందనన్నారు. పరిశ్రమల తో పాటు మామిడి విస్తీర్ణ%శీ% పెరుగుతూ వచ్చిందని,పరిశ్రమల పైన మామిడి రైతులు మామిడి పంట విస్తీర్ణులపైన పరిశ్రమ ఆధారపడి ఉన్నాయన్నారు. గత కొన్ని సంవత్సరాలు గా మామిడి పంట, దిగుబడి నిలకడగా లేకపోవడం వల్ల మామిడి గుజ్జు ఎగుమతుల పై ప్రభావం చూపిందని, ఈ దిశలో మామిడి పంటకు స్థిరత్వం చేకూర్చడం తో పాటు మామిడి స్థానంలో ప్రత్యామ్నాయ పంటల సాగు నుప్రోత్సహించేందుకు ఇందుకు సంబంధించిన అవగాహన కల్పించేందుకు రాష్ట్రస్థాయి అధికారులు, ప్రజా ప్రతినిధులు ఉద్యాన పంటల అవగాహన ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరుగుతుందని రైతు సోదరులు ఈ అవగాహన కార్యక్రమం లో పెద్ద ఎత్తున పాల్గొని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా జిల్లా కలెక్టర్ ఆ ప్రకటన లో తెలిపారు.

# ఉపాధ్యాయుల ఐక్యత: కష్టకాలంలో ఆసరాగా నిలిచిన యుటిఎఫ్



కోవూరు, స్వర్ణ సాగరం, ఏప్రిల్ 9:

ఉపాధ్యాయుల సమస్యలపై నిరంతరం పోరాటం చేసే యునైటెడ్ టీచర్స్ ఫెడరేషన్ (యుటిఎఫ్) మానవత్వాన్ని చాటుకుంది. విద్యాశాఖలో కాంట్రాక్టు ప్రాతిపదికన చిరుద్యోగం చేస్తున్న సిఆర్ఎంటి ఉద్యోగిని తండ్రికి ఆపదొస్తే, తామున్నామని భరోసా నిలిచింది. ఈ సంఘటన కోవూరు మండలంలో చోటుచేసుకుంది.వివరాల్లోకి వెళితే, కోవూరు మండలం లేగుంటపాడుకు చెందిన సిఆర్ఎంటి శ్రీమతి వెంకటరమణమ్మ గారి తండ్రి క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ చికిత్స పొందుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న యుటిఎఫ్ కోవూరు మండల శాఖ, తమ వంతు సహాయంగా స్పందించింది. ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘ సభ్యులు కలిసి నిధులు సేకరించారు. ఈ నేపథ్యంలో, 9/04/2025 తేదీన యుటిఎఫ్ కోవూరు మండల శాఖ తరపున బాధిత కుటుంబానికి రూ. 35,002 ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కోవూరు మండల విద్యాశాఖాధికారిణి శ్రీమతి వై. చెంచులక్ష్మమ్మ కూడా తన మానవత్వాన్ని చాటుకుంటూ రూ. 5,000 విరాళం అందించారు.ఈ సహాయ కార్యక్రమానికి యుటిఎఫ్ నెల్లూరు జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీ జీ. వి. చలపతిశర్మ, జిల్లా కౌన్సిలర్ శ్రీమతి కే. భారతి, కోవూరు మండల శాఖ అధ్యక్షులు శ్రీ కే. ఎస్. ప్రసాద్, ప్రధాన కార్యదర్శి శ్రీ ఎస్. వెంకటేశ్వర్లు, సహాధ్యక్షులు శ్రీ పి. సీ. సుబ్బారావు, శ్రీ ఎం. మురళి, శ్రీ ఎం. వి. సుబ్రమణ్యం, శ్రీ సీ హెచ్. శ్రీనివాసులు, శ్రీమతి డి. పుష్పలత, సీ ఆర్ పీ లు శ్రీ విష్ణుప్రసాద్, శ్రీ హరీష్ మరియు శ్రీమతి వనజ గార్లు పాల్గొన్నారు.తమ ఉద్యోగ బాధ్యతలతో పాటు, తోటి ఉద్యోగి కష్టంలో ఉన్నప్పుడు స్పందించిన యుటిఎఫ్ సభ్యుల చర్య పలువురికి ఆదర్శంగా నిలిచింది. ఉపాధ్యాయుల మధ్య ఉండే ఐక్యతను, మానవత్వాన్ని ఈ సంఘటన మరోసారి చాటి చెప్పింది.

# వెంకటేశ్వర ఇంజనీరింగ్ కళాశాలలో మూడు రోజుల ఫెస్ట్ పత్రిక ఆవిష్కరణ..



ఇష్టపడి చదవాలి..

ఎస్ వి గ్రూప్ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ పి గుణశేఖర్

కోవూరు, స్వర్ణ సాగరం, ఏప్రిల్ 10 :

కొడవలూరు మండలంలోని శ్రీ వెంకటేశ్వర ఇంజనీరింగ్ కళాశాలలో ఏప్రిల్ 16 న స్పోర్ట్స్ ఫెస్ట్, ఏప్రిల్ 17 న టెక్ ఫెస్ట్ అగిలా225, ఏప్రిల్ 18 న కల్చరల్ ఫెస్ట్ సెలబ్రషియో 2%ఎ%25 జరుపుతున్నామని వివిధ విభాగాల పోస్టర్స్ ను కళాశాల చైర్మన్ శ్రీ గుణశేఖర్ మరియు హానరరీ ప్రెసిడెంట్ డాక్టర్ పి శ్రీలక్ష్మి ప్రారంభించారు. చైర్మన్ మాట్లాడుతూ ఈ మూడు రోజుల కార్యక్రమంలో మొదటి రోజు ఏప్రిల్ 16 విద్యార్థిని విద్యార్థులకు మరియు అధ్యాపకులకు క్రీడా పోటీలు , రెండవ రోజు ఏప్రిల్ 17వ తారీకు టెక్నికల్ ఫస్ట్ ,వివిధ కళాశాల నుంచి విద్యార్థిని విద్యార్థులకు పలు రకాల టెక్నికల్ పోటీలు , పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ,టెక్నికల్ క్విజ్ మరియు ప్రాజెక్ట్ ఎక్స్పోలు , మరియు చివరి రోజు 18 తేదీ సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. చివరి రోజు సాంస్కృతి కార్యక్రమాలకు సినీ తారలు సందడి చేయి ఉన్నారని తెలిపారు.పెస్ట్ అన్ని విభాగాల పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు బాణాసంచా కాలుస్తూ సంబరాలు చేసుకున్నారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సి ప్రకాశ రావు , కన్వీనర్ డాక్టర్ హాజరత్తయ్య మరియు వివిధ విభాగాధిపతులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఆరోపణలను ఖండించిన జనసేన

ముత్తుకూరు స్వర్ణ సాగరం ఏప్రిల్ 9



వైకాపా నేత ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డి మీడియా సమావేశంలో వెల్లడించిన విషయాలు పూర్తిగా అవాస్తవమని సర్వేపల్లి నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త బొబ్బేపల్లి సురేష్ నాయుడు పేర్కొన్నారు బుధవారం ఆయన మీడియా సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా మాట్లాడుతూచవరదాపురంలో 250 కోట్ల రూపాయలకి పైబడి మైనింగ్ మాఫియా జరిగింది వాస్తవం అన్నారు అక్కడ అనుమతులు లేకుండా నాటు పేలుడు పదార్థాలు ఉండడం వాస్తవం అయితే గత రెండు రోజుల నుంచి ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డి మీడియా సమావేశం పెట్టి కాకాణి గోవర్ధన్ రెడ్డి అవినీతి చేయలేదు అక్కడ మైనింగ్ మాఫియా జరగలేదు అక్కడ నాటు బాంబులు లేవు ఇదంతా తప్పుడు ప్రచారం చేయడానికి వాస్తవాలుఅణిచివేయడానికి అని చెప్పి మీడియా సమావేశాలు పెట్టి మాట్లాడుతున్నటువంటి ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డి మీ వైసీపీ పరిపాలనలో మైనింగ్ మాఫియా తరలింపు జరిగే సమయంలో మూడు రోజులపాటు నేటి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి గారు దీక్ష చేసింది వాస్తవం కాదా గూగుల్ ఫోటోల ద్వారా అక్కడ అనుమతులు లేని నాటు బాంబులు మరియు అక్రమంగా బస్తాలకెతి తెల్ల బంగారం మొత్తం గూగుల్ ఫోటోల ద్వారా కేంద్ర గనుల శాఖ కి మరియు జిల్లా కలెక్టర్ కి ఆనాటి అధికారులు అందరికీ కూడా పంపించడం జరిగింది ఇది వాస్తవం ఈ అక్రమ మైనింగ్ లో ముద్దాయి నెంబర్ 4 కాకాణి గోవర్ధన్ రెడ్డి ఇందులో భాగస్వామ్యం లేకపోతే ఎందుకు పారిపోయాడు ఎందుకు కనిపించడం లేదు కాకాణి గోవర్ధన్ రెడ్డి ఏమన్నా నిజాయితీపరుడా నీతివంతుడ చెప్పండి అని ప్రశ్నించారు కాకాణి గోవర్ధన్ రెడ్డి నోరు ఉంది కదా అని సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ని వ్యక్తిగతంగా విమర్శించినప్పుడు మీరు ఎక్కడున్నారు సార్ మిమ్మల్ని మీ కుటుంబ సభ్యుల్ని వ్యక్తిగతంగా దూషణలు చేస్తే మీరు చూస్తూ ఊరుకుంటారా మీ స్కూల్లో చదివే పిల్లలకి మీరు నేర్పించే సంస్కారం ఇదేనా అవినీతి చేసినటువంటి వ్యక్తిని వెనకేసుకుని వస్తున్నారంటే మిమ్మల్ని ఏమనాలి నెల్లూరు జిల్లాలో ఉన్న వైసిపి నాయకులారా మీరు నీతి నిజాయితీల గురించి పరిపాలన గురించి కుల మత వర్గ బేధాలు గురించి మాట్లాడే అర్హత కోల్పోయారన్నారు.

ఈ కార్యక్రమంలో మహిళ అధ్యక్షురాలు గుమ్మినేని వాణి భవాని నాయుడు, ముత్తుకూరు మండల సీనియర్ నాయకులు రహీం వెంకటాచలం మండల కార్యదర్శి సందూరి శ్రీహరి, బోలా అశోక్, చిన్న, రహమాన్, తదితరులు పాల్గొన్నారు.

# సైన్స్ సెంటర్ అభివృద్ధి కోసం 70000 విరాళం అపస్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కు అందజేత



నెల్లూరు స్వర్ణ సాగరంఏప్రిల్ 9

నెల్లూరు జిల్లా సైన్స్ సెంటర్ అభివృద్ధి కోసంఅపస్ ఆధ్వర్యంలో బుధవారం రూ 70000 చెక్కును జిల్లా కలెక్టర్ ఆనంద్ కు అందజేశారుఈ కార్యక్రమంలో అపస్ జిల్లా అధ్యక్షులు నేలనూతల శ్రీధర్ కార్యదర్శి రామ్మోహన్ రెడ్డి ఉపాధ్యక్షులు వెంకటాద్రి కోశాధికారి పివి కృష్ణారావు సిటీ ట్రెజరర్ అభిషేక్ రెడ్డిజిల్లా విద్యాశాఖ అధికారి రాజా బాలాజీ రావు సైన్స్ సెంటర్ఇంచార్జ్ కరుణాకర్ రెడ్డి పాల్గొన్నారు

# ప్రజల దాహాన్ని తీర్చుటకు చలివేంద్ర ఏర్పాటు ఎంపీడీవో నాగరాజు



పూతలపట్టు స్వర్ణసాగరం ఏప్రిల్ 9

జనాలు ఎక్కువ అయిపోయారు ఎండలు విపరీతంగా ఉండడంతో మండల కేంద్రానికి చుట్టుపక్క గ్రామస్తులు అధిక సంఖ్యలో వస్తున్నారు కాబట్టి వారికి దాహాన్ని తీర్చుటకు చలివేంద్ర ఏర్పాటు చేయబడింది ఈ చలివేంద్రం జూన్ మాసం వరకు ఏర్పాటు చేస్తున్నామన్నారు చలివేంద్రాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి అన్నారు ఈ కార్యక్రమంలో మండల సీనియర్ తెలుగుదేశం నాయకులు మురళి నాయుడు పంచాయతీ కార్యదర్శి రమణ స్థానిక సర్పంచి మా శిలమని గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# తహసీల్దార్ ని సన్మానించిన తెలుగుదేశం నాయకులు



మండలంలో రైతుల సమస్యలపై చొరవ చూపండి

బుచ్చినాయుడు కండ్రిగ స్వర్ణ సాగరం ఏప్రిల్ 9

తహసీల్దార్ గా బాధ్యతలు చేపట్టిన శ్రీదేవిని మండల తెలుగుదేశం నాయకులు కార్తీక్ నాయుడు,మునిచంద్ర నాయుడు, రవి నాయుడు, మధు నాయుడు బుధవారం తహసీల్దార్ కార్యాలయంలో ఆమెను శాలువా కప్పి పుష్పగుచ్ఛమిచ్చి స్వీట్స్ ని అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు తహసిల్దార్ తో మండలంలో భూ సమస్యలు అధికంగా ఉన్నాయని, అలాగే రేషన్ షాపుల మార్పుల విషయం గురించి, కొత్తగా మంజూరు అవుతున్న ఇళ్లకు పొజిషన్ సర్టిఫికెట్స్ గురించి ఇంకా మండలంలో ఉన్న ఇతర సమస్యలను చర్చించడం జరిగింది. దీనికి తహసిల్దార్ శ్రీదేవి సానుకూలంగా స్పందించి సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని. రైతులు ప్రజలు సమస్యలు తన వద్దకు తీసుకొని వస్తే సత్వర పరిష్కారానికి ప్రయత్నిస్తానని ఆమె ఈ సందర్భంగా తెలియపరిచారు..

# బిజెపి క్రియాశీలక సమావేశం



బుచ్చిరెడ్డిపాలెం స్వర్ణ సాగరం ఏప్రిల్ 9

మండల కేంద్రం పద్మావతి కళ్యాణమండపంలో బుధవారం కోవూరు నియోజకవర్గ క్రియాశీలక సభ్యుల సమావేశం నిర్వహించారు. సమావేశంలో భారతీయ జనతా పార్టీ ద్వారా అమలవుతున్న పార్టీ విధానాలను సమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా ఇందుకూరుపేట మండల పరిషత్ ఉపాధ్యక్షురాలు కైలాసం లావణ్య జన్మదినం సందర్భంగా బిజెపి నాయకులు సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు

# పేదూరు పి ఎ సి ఎస్ సందర్శించిన నాబార్డ్ డీడీఎం

తోటపల్లి గూడూరు స్వర్ణసాగరం ఏప్రిల్ 9



మండలంలోని పేదూరు పిఏ సిఎస్ ను బుధవారం నాబార్డ్ డిడిఎం పి బాబు సందర్శించారు. కేంద్ర ప్రభుత్వం సూచన మేరకు ప్రతి మూడు గ్రామపంచాయతీలకు ఒక ఎంపీ ఏసీఎస్ ఏర్పాటు చేయుటకు వీలుగా నిర్ణయం తీసుకోవడం కోసం నాబార్డ్ డీడీఎం సొసైటీ సీఈవో రమణమూర్తి తో సంఘ పరిధిలోని పంచాయతీలు ఇతర సమాచారాన్ని చర్చించారు. డి డి ఎం తో పాటు సొసైటీ సభ్యులు అధికారులు ఉన్నారు

# ప్రభుత్వ పథకాలు ప్రతి ఒక్కరికి అందజేయడమే కాంగ్రెస్ లక్ష్యం

జిల్లా ఉపాధ్యక్షుడు డాక్టర్ బత్తుల శ్రీనివాస్ యాదవ్,

స్వర్ణ సాగరం డోర్నకల్ ఏప్రిల్ 09



భారత రాజ్యాంగంలో ప్రతి ఒక్కరూ సమానం అనే నినాదంతో ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందాలని ఉద్దేశంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు డాక్టర్ బత్తుల శ్రీనివాస్ యాదవ్ అన్నారు..ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే రామచంద్రనాయక్ ఆదేశాలతో బుధవారం జై బాపు జై బీమ్, జై సంవిదాన్,3వ రోజు కార్యక్రమంలో భాగంగా డోర్నకల్ మండలం బూర్గుపాడు , దుబ్బ తండా, కన్నెగుండ్ల గ్రామలలో భారీ ర్యాలీ నిర్వహించరు..ఈ సందర్భంగా డాక్టర్ బత్తుల శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ ప్రతి ఒక్క పేదవారు సన్నబియ్యం తినాలని దేశంలో ఎక్కడలేని విధంగా సీఎం రేవంత్ రెడ్డి సన్న బియ్యం పథకాన్ని ప్రవేశపెట్టారని తెలిపారు. ఈ కార్యక్రమం లో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కాసం శేఖర్,మండల అధ్యక్షులు జగదీశ్, బుద్ధిష్ట సొసైటీ జిల్లా అధ్యక్షుడు చిలకబత్తిని మాణిక్య రాజు, ఈటామల్ల యశ్వంత్ , అనిల్,దబ్బా శ్రీను, బత్తుల రాజు, వీర బాబు,ఆర్.సురేష్, అంగోత్ వెకన్న, బానోత్ శ్రీను నాయక్, కాంగ్రెస్ నాయకులు తదితరులు ఉన్నారు

